ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ లో భారతీయ కళా మహోత్సవ్ ను కొద్ది సేపటి క్రితం లాంఛనంగా ప్రారంభించారు.

2. తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలన్న లక్ష్యంతో రైజింగ్ డాక్యుమెంట్ లో విద్య, నైపుణ్యాలు, ఉపాధికి పెద్దపీట వేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

3. పరిశ్రమలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

4. రాష్ట్రంలో 32 మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

**Early -భారతీయ కళామహోత్సవ్:**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళామహోత్సవ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , రాజస్థాన్ గవర్నర్ హరిబావ్ బాగ్డా , గోవా గవర్నర్ అశోక గజపతిరాజు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ... ఈ ఉత్సవాలు భారత ఆత్మను ఆవిష్కరిస్తున్నాయని, పశ్చిమ భారత సంస్కృతీ సాంప్రదాయాలను హైదరాబాద్ వేదికగా ప్రదర్శిస్తున్నాయని అన్నారు. కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి మాట్లాడుతూ ... ఏక భారత్ శ్రేష్ఠ భారత్ భావనకు అనుగుణంగా ఈ మహోత్సవం ఏర్పాటయిందని చెప్పారు. అంతకు ముందు రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ... సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్రపతిని ఆహ్వానించారు.

**--- MSL**

**భట్టి విక్రమార్క మల్లు**

తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలన్న లక్ష్యంతో రైజింగ్ డాక్యుమెంట్ లో విద్య , నైపుణ్యాలు, ఉపాధికి పెద్దపీట వేస్తున్నామని , ఆ ఇంజన్ ను నడిపించేది జేఎన్టీయూ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు జేఎన్టీయూ

వజ్రోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అరవై ఏళ్లలో లక్షలాది ఇంజనీర్లు , ఆవిష్కర్తలు, పరిపాలకులు, స్వప్నదృష్టులను తీర్చిదిద్దిన ఈ పవిత్ర స్థలంలో నిలబడి మాట్లాడటం ఒక అపూర్వమైన ఆనందం అని డిప్యూటీ సీఎం అన్నారు. ISRO నుండి Google వరకు, DRDO నుండి Tesla వరకు, పబ్లిక్ సెక్టార్ నాయకత్వం నుండి డీప్-టెక్ స్టార్టప్‌ల వరకు JNTU భారతదేశాన్ని ముందుకు నడిపించే తరాలను సృష్టించిందనీ ఆయన అన్నారు.

పీఎస్

**శ్రీధర్ బాబు**

గత ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం అడ్డగోలుగా జీవోలు , చెల్లింపులు చేయడం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కానీ , గతంలో పదేళ్లు మంత్రిగా పనిచేసిన బీఆర్ఎస్ నాయకుడు తారక రామారావు మాత్రం రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నారని శ్రీధర్‌బాబు విమర్శించారు. సచివాలయంలో ఈ సాయంత్రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోందని, గత ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారమే హైదరాబాద్‌లోని భూముల బదిలీకి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని , రాష్ట్ర అభివృద్ధి జరగకూడదనే ఆలోచనతో కేటీఆర్ మాట్లాడుతున్నారని శ్రీధర్ బాబు విమర్శించారు.

పీఎన్

**నాణేల సదస్సు**

రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో వచ్చేనెల 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణేల సదస్సును నిర్వహించనున్నారు. ఈ సదస్సు కరపత్రాన్ని ఈరోజు సచివాలయంలో పర్యాటక , పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ( NSI) సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. . నాణేల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ లోని డాక్టర్ ఎంసిఆర్ హెచ్ఆర్డి ఇన్స్టిట్యూట్లో ఈ సదస్సు జరుగుతుంది.

డెస్క్

**కడియం**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావును స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈరోజు కలిశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జరుగుతున్న విచారణలో భాగంగా , వివరణ ఇచ్చేందుకు తనకు మరింత సమయం కావాలని ఆయన స్పీకర్ను కోరారు. ఈనెల 23న హాజరు కావాలంటూ స్పీకర్ జారీ చేసిన నోటీసుపై కడియం శ్రీహరి ఈ విజ్ఞప్తి చేశారు. కాగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అనర్హత వేటుపై స్పీకర్ నాలుగు నెలల్లో విచారణ పూర్తి చేయాల్సి ఉంది.

పీటీసీ, హైదరాబాద్

**బందోబస్తు**

వచ్చేనెల 8, 9 తేదీలలో జరుగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి భారీ బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. ఈరోజు ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ బందోబస్తును ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పార్కింగ్ స్థలం, హెలిపాడ్ ప్రదేశం, మీటింగ్ ప్రదేశాన్ని రోడ్ మ్యాప్ ను పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.

డెస్క్

**బదిలీలు**

తెలంగాణలో భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. 1997 బ్యాచ్‌కు చెందిన దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా బదిలీ చేశారు. హైదరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా పనిచేసిన 2009 బ్యాచ్‌కు చెందిన పరిమిళా నూతన్‌ను సీఐడీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమించారు. అదేవిధంగా, గుణశేఖర్ రాచకొండ క్రైమ్స్ డీసీపీగా బదిలీ అయ్యారు.

పీటీసీ, హైదరాబాద్

**చైర్ పర్సన్**

పిల్లల రక్షణ , భద్రత, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆదిలాబాద్ , నిర్మల్ జిల్లాలో బాలల భద్రత , బాల్య వివాహాల నియంత్రణ , పోక్సో చట్టం అమలు , చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంకా బాల్య వివాహాలు నమోదవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. అలాగే హాస్టళ్లు , ఆశ్రమాలు, పాఠశాలల్లో పిల్లలపై వేధింపులు , దుర్వినియోగం, నిర్లక్ష్యంపై జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరించాలని సూచించారు.

పిటిసి, నిర్మల్

**చీరలు**

ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సాధికారతకు ఉపయోగపడుతుందని, మహిళల ఆత్మగౌరవానికి తోడ్పడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అ గర్వాల్ తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...

**బైట్ ... గరిమ అగర్వాల్**

పిటిసి, సిరిసిల్ల

**వాతావరణం**

ఆగ్నేయ బంగాళాఖాతంలో రేపు అల్పపీడన ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి ఈనెల 24 నాటికి వాయుగుండంగా మారవచ్చని వెల్లడించింది. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, వచ్చే 3 రోజుల పాటు... కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని తెలిపింది.

పిఎన్

**లాంచీ**

నాగార్జునసాగర్, శ్రీశైలం లాంచీ ప్రయాణం రేపటి నుంచి ప్రారంభం కానుంది. నల్లమల్ల కొండల నడుమ పచ్చని ప్రకృతి మధ్యన సాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3 వేల 250 రూపాయలు, పిల్లలకు 2 వేల 600 రూపాయలుగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ధర నిర్ణయించింది. కేవలం వెళ్లడం కోసం అయితే పెద్దలకు 2 వేల రూపాయలు, పిల్లలకు 1,600 రూపాయలుగా అధికారులు తెలిపారు. ఆన్లైన్ లో కూడా టికెట్లు బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు హైదరా బాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ , నాగార్జున సాగర్ లాంచీ యూనిట్ లను సంప్రరించాలని తెలిపారు.

పిటిసి, నల్గొండ

**సుడా**

అన్ని వర్గాల సంక్షేమం , అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని , ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో లోయర్ మానేరు జలాశయంలో 100 శాతం రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన ఈ కార్యక్రమానికి హాజరై జలాశయంలో చేప పిల్లలు విడుదల చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నామని అన్నారు.

పిటిసి, కరీంనగర్

**గడ్డం**

అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమని ప్రజల అభ్యర్థనలు ఎప్పుడూ ప్రాధాన్యంగా పరిగణిస్తామని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలిపారు. రాఘువపట్నంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఈరోజు ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఈ ఆంజనేయ స్వామికి అప్పట్లో ముడుపు కట్టానని అది చెల్లించుకోడానికి ఇప్పుడు వచ్చినట్లు మంత్రి చెప్పారు. దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

పిటిసి, పెద్దపల్లి